జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 1, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

## సామాజిక సేవలో వికలాంగులకు ట్రై సైకిల్లు అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, నవంబర్ 30,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవం ్గంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే గారి క్యాంప్ కారా ్యలయంలో నంది హిల్స్‌కు చెందిన జూలూరు సైదులు, లెనిన్ నగర్‌కు చెందిన పుల్లయ్య, నేదునూరుకు చెం దిన దేవరకొండ అంజయ్యలకు ట్రై సైకిళ్లను మాజీ మంత్రివర్యులు, మహే ాశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు



వివరాలు 5లో..

# సమస్యలు అన్నిటినీ పరిష్కరిస్తాం

**-"వ్యర్థ పదార్థాలు నాళాల్లో వేసే వారిపై కఠిన చర్యలు - శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని పది కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల కోరిక మేరకు సెవెన్ హిల్స్ కాలనీ నందు ఎర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఇట్టి జేఏసీ కమిటీలో సెవెన్ హిల్స్ కాలనీ,స్వాతి గార్డెన్స్,ద్వారక నగర్,డీ.పీ.నగర్,హిమపురి కాలనీ 1 2,సౌత్ ఎండ్ పార్క్,సహారా,జడ్జెస్ కాలనీ,చండీశ్వర్ కాలనీ,ప్రెస్ కాలనీ వాసుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ పక్కన ఉన్న డంపింగ్ యార్డు వల్ల తీవ్రమైన దుర్వాసన రావడం వల్ల చర్మ వ్యాధులు,శ్వాసకోశ సమస్యలు భయంకరంగా వ్యాప్తి చెందుతున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా రాత్రిపూట రహస్యంగా కెమికల్ వ్యర్థాలు నాలాలో చేరుస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అట్టి డంపింగ్ యార్డు చుట్టుపక్కల ప్రాంతంలో అధికారులచే ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిశీలనలు చేపట్టామని, షెడ్ల స్థితిగతులపై నివేదికలు సేకరించారని గుర్తు చేశారు. అలాగే పరిసర కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామని తెలిపారు. కానీ ప్రస్తుతం అక్కడ సీ.సీ.కెమెరాలు పనిచేయడం లేదని అన్నారు. మళ్లీ అధికారులతో

వివరాలు 9లో..




## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

**-14 పంచాయతీలు, 134 వార్డులు, 148 పోలింగ్ కేంద్రాలు.**
**- 5 నామినేషన్ కేంద్రాలు-డిసెంబర్ 3న నామినేషన్ల స్వీకరణ:**
**- అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి వెల్లడి**

వివరాలు 3లో..

## మూడంచెల భద్రతతో గ్లోబల్ సమ్మిట్

**పాస్ లు ఉన్నవారికే అనుమతి- పోలీసులకు సహకరిద్దాం**
**నాయకులు, కార్యకర్తలకు సమ్మిట్ తర్వాత అవకాశం**
**తెలంగాణ రైజింగ్-2025**



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి



వివరాలు 3లో..

## నల్లచెరువు అభివృద్ధి పనులను చేపట్టిన ముఖ్యమంత్రి, హైడ్రా అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు

**-ఎస్టిపి ప్లాట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**
**- నల్ల చెరువు బాధితులకు నష్టపరిహారం అందించేలా రుషి చేస్తా**
**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



# ఆర్జీ బాటిల్ డోర్ బ్యాట్మింటన్ అకాడమీ శాఖ ప్రారంభోత్సవం

**- కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్**






**శేరిలింగంపల్లి,నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని, గోల్డెన్ తులిప్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్జీ బాటిల్ డోర్ బ్యాట్మింటన్ అకాడమీ శాఖను, మాజీ ఇంటర్నేషనల్ బ్యాట్మింటన్ ప్లేయర్, తెలంగాణ రాష్ట్ర బ్యాట్మింటన్ అసోసియేషన్ సలహాదారులు కొసరాజు లక్ష్మణ్, సూపెరంటెండెంట్ అఫ్ పోలీస్–అక్టోపస్, బేగంపేట్, కే. గంగారెడ్డి ,గోల్డెన్ తులిప్ కాలనీ అధ్యక్షులు విద్యా సాగర్ రెడ్డి తో కలసి ముఖ్య అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ బాటిల్ డోర్ బ్యాట్మింటన్ అకాడమీ శాఖ యాజమాన్యం ఈ. గంగారెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్, ఎస్పీ కే. గంగారెడ్డి, టీయస్ స్టేట్ బ్యాట్మింటన్ అసోసియేషన్ అడ్వైజర్ కే. లక్షణ్, గోల్డెన్ తులిప్ అధ్యక్షులు విద్యా సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, తిరుపతి పటేల్, వ్యాపారావేత్తలు వెంకట రాజు, నరేందర్, వెంకటేష్ పటేల్, కచ్చావా దీపక్, ఫణి, బళ్ళ జశ్విక్, మంగెన దేవాన్ష తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే మహా ధర్నాకు సంపూర్ణ మద్దతు

**-తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకట రమణారావు**



**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టు సమస్యలపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్(టిజేఏ) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని టిజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి వెంకట రమణారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మా ట్లాడుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సలహాదారు ఉప్పల లక్ష్మణ్ సూచన మేరకు ఈ మహాధర్నాలో టిజేఏ కూడా పాల్గొంటుందని టిజేఏ రాష్ట్ర కార్యదర్శి ఘోరీ, ఎన్. యూ. జే. ఐ ఉపాధ్యక్షుడు రాజేంద్రనాథ్ లు తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడేషన్, హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్, బస్ పాసులు, ట్రైన్ పాసులు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యలు అన్నిటినీ పరిష్కరిస్తాం

**-"వ్యర్థ పదార్థాలు నాళాల్లో వేసే వారిపై కఠిన చర్యలు**

**- శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని పది కాలనీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల కోరిక మేరకు సెవెన్ హిల్స్ కాలనీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఇట్టి జేఏసీ కమిటీలో సెవెన్ హిల్స్ కాలనీ,స్వాతి గార్డెన్స్,ద్వారక నగర్,డీ. పీ. నగర్,హిమపురి కాలనీ 1 2,సౌత్ ఎండ్ పార్క్,సహారా,జడ్జెస్ కాలనీ,చండీశ్వర్ కాలనీ,ప్రెస్ కాలనీ వాసుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ పక్కన ఉన్న డంపింగ్ యార్డు వల్ల తీవ్రమైన దుర్వాసన రావడం వల్ల చర్మ వ్యాధులు,శ్వాసకోశ సమస్యలు భయంకరంగా వ్యాప్తి చెందుతున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా రాత్రిపూట రహస్యంగా కెమికల్ వ్యర్థాలు నాలాలో చేరుస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అట్టి డంపింగ్ యార్డు చుట్టుపక్కల ప్రాంతంలో అధికారులచే ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిశీలనలు చేపట్టామని,షెడ్ల స్థితిగతులపై నివేదికలు సేకరించారని గుర్తు చేశారు. అలాగే పరిసర కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామని తెలిపారు. కానీ ప్రస్తుతం అక్కడ సీ. సీ. కెమెరాలు పనిచేయడం లేదని అన్నారు. మళ్లీ అధికారులతో చర్చించి మరొక్కమారు గోడౌన్స్ పరిశీలించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే ప్రస్తుతం అక్కడ నిలిచివున్న పొల్యూషన్ నీరు మోటర్ల ద్వారా తొలగించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. అలాగే మీ యొక్క స్థానికుల సహకరం కూడా ఎంతో ముఖ్యం అని తెలిపారు. ఇక్కడ వ్యర్ధ రసాయనాలు వేదజల్లే వాహనాలు మీరు పట్టుకొని స్థానిక అధికారులకు,అలాగే మాకు కూడా సమాచారం ఇస్తే అట్టి వాటిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కొన్ని రోజుల క్రితం ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను హైడ్రా,పొల్యూషన్,హైలా,జీ. హెచ్. ఏం. సీ,ఫారెస్ట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చాలా వరకు దుర్గంధ వాసన లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఇట్టి ఓపెన్ డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా దాదాపు ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అట్టి పనులు ఇప్పటికే ప్రారంభం కావడం జరిగింది అని అట్టి పనులు సకాలంలో పూర్తి అయితే చుట్టుపక్కల కాలనీవాసులకు దుర్గంధం నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. ఇట్టి డ్రైన్స్ నిర్మాణ పనుల్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని పనులు చేయడం జరుగుతుందని,అలాగే అట్టి డ్రైన్స్ నిర్మాణ పనుల్లో పలువురు కాలనీవాసులకు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున మీరు కూడా తమ వంతు సహా య,సహకారాలు అధికారులకు అందివ్వాలని కోరారు. దానికి గాను కాలనీవాసులు తప్పకుండా మా యొక్క సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సీనియర్ భాంస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, జగదీష్ యాదవ్,సతీశ్ యాదవ్,పలువురు కాలనీ వాసులు జెఏసీ అధ్యక్షులుకత్తుల రాంబాబు,రమేష్,చంద్రారెడ్డి,అంజయ్య,జనార్ధన్,బిక్షం,యాదగిరి,రాజేష్,మధుసూదన్ రెడ్డి,రవికిరణ్ చారి,గోపీకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

**-సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ కోగంటి శిల్పవల్లి ఐపీఎస్**

**-ఘనంగా ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ 45వ వార్షికోత్సవం**

**-హైదరాబాద్ కి కహానీ అనే థిమ్ తో అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు**



**హైదరాబాద్, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులదే కీలక పాత్ర అని సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ కోగంటి శిల్పవల్లి ఐపీఎస్ అన్నారు. ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్(ఓజీహెచ్ఎస్) 45వ వార్షిక దినోత్సవాన్ని 'హైదరాబాద్ కి కహానీ' అనే థిమ్ తో అద్భుతమైన సాంస్కృతిక వైభవంతో ఘనంగా జరుపుకుంది. ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నారుల అభిరుచులను తల్లిదండ్రులు గౌరవిస్తూ వారికి మద్దతుగా ఉండాలని సూచించారు. స్కూల్ చీఫ్ ప్యాట్రన్ మణికొండ వేద్కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మలచడంలో మార్గదర్శకులుగా వ్యవహరించాలని అన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రుల రక్షణ, మద్దతు, మార్గదర్శకత్వంలో ఎదగాలని అన్నారు. విద్యార్థులకు సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి పాఠశాలలు, కుటుంబాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన మాట్లాడుతూ వార్షిక దినోత్సవం సాంస్కృతికంగా అవగాహన, నమ్మకం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అభ్యాసకులను పెంపొందించడంలో పాఠశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. గౌరవ అతిథులు గా స్పెషల్ రిపోర్ట్స్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ చిల్కూరి సుశీల్ రావు హాజరై ఆ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం గురించి మాట్లాడారు. ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్ మాజీ డైరెక్టర్ పద్మావతి తుంగతుర్తి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం వారి దార్శనిక జ్ఞానం, వివేకాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. విభావరి డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు సముద్రాల మాధవి రామానుజం తన ప్రసంగంలో ఐఫెల్ టవర్ ఎత్తుగా ఉన్నట్లే, టవర్ లోగోను స్వీకరించిన ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ కూడా గొప్ప ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షించారు. భరతనాట్య నిపుణురాలు గీతా గణేషన్ మాట్లాడుతూ సంవత్సరాలుగా విద్యార్థులను పోషించడంలో యాజమాన్యం యొక్క నైపుణ్యాన్ని ప్రశంసించింది. రాడ్క్లిఫ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ మాధవి లక్ష్మి మాట్లాడుతూ సంతోషకరమైన తల్లిదండ్రుల గురించి, విద్యార్థుల ప్రవర్తన, విద్యపై దాని ప్రభావం గురించి మాట్లాడారు. 3 నుండి 9 తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.



# ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన కార్పొరేటర్ కళ్లెం

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ హయత్నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద్ చారి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుంది. దేశ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా చేస్తుంది. యువతలో సేవాభావం,సామాజిక బాధ్యత,స్వచ్ఛతకు ఉన్న అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి బండారి భాస్కర్,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్ , మహిళా మోర్చా సీనియర్ నాయకులు పార్వతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సైదమ్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ,కార్యదర్శి సుజాత, నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్,అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

## -14 పంచాయతీలు, 134 వార్డులు, 148 పోలింగ్ కేంద్రాలు.
## - 5 నామినేషన్ కేంద్రాలు-డిసెంబర్ 3న నామినేషన్ల స్వీకరణ:
## - అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి వెల్లడి




**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** మూడవ విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 14 గ్రామపంచాయతీలకు 134 వార్డు స్థానాలకు గాను 14 8 పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నామని అబ్దుల్లాపూర్మెట్ మండల ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. 14 గ్రామపంచాయతీలలో మొత్తం 35 వేల 585 మంది ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. మూడవ విడత ఎన్నికలకు గాను డిసెంబర్ 3 నుండి 5వ తేదీ వరకు ఉదయం 10 నుండి సాయంత్రం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి ఐదు నామినేషన్ల కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయా గ్రామపంచాయతీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవాలని తెలిపారు. ఐదు నామినేషన్ కేంద్రాలు 1)అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ కార్యాలయంలో అబ్దుల్లాపూర్, కవాడిపల్లి, బలిజగూడ, గ్రామాల అభ్యర్థులు, 2)లష్కర్ గూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో లష్కర్ గూడా, ఇనాంగూడ గ్రామాల అభ్యర్థులు, 3)అనాజ్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గుంతపల్లి, మజీద్ పూర్, అనాజ్ పూర్ గ్రామాల అభ్యర్థులు, 4)బాటసింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పిగ్లీపూర్, జాఫర్ గూడా, బాటసింగారం గ్రామాల అభ్యర్థులు, 5)బండ రావిరాల గ్రామపంచాయతీ కార్యాలయ ంలో చిన్న రావిరాల, బండ రావిరాల గ్రామ అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేయాలని తెలిపారు. డిసెంబర్ 6న నామినేషన్ల స్క్రూటీనీ ఉంటుందన్నారు. 9న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని అబ్దుల్లా పూర్ మెట్టు ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి

## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్30 (ప్రజాజ్యోతి):** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ముక్తాల అనంత నర్సింహులు గౌడ్‌కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మద్దతు తెలిపారు. రాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆదివారం ముక్తాల అనంత నరసింహుల గౌడ్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున ఎర్పాటు చేసిన ర్యాలిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి ఆయన పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాల లో పెద్ద ఎత్తున అభివృద్ధికి బాటలు వేయవచ్చుని ప్రజలకు సూచించారు. గ్రావ ంంలోని ప్రజలందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ బలపరిచిన ముక్తాల అనంత నరసింహులు గౌడ్‌కు మద్దతు తెలిపి అత్యధిక ఓట్లు వేసి గ్రామ సర్పంచిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని విధుల్లో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముక్తాల అనంత నరసింహులు గౌడ్ మాట్లాడుతూ.. సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తాననీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎలాంటి కల్మషం లేని వ్యక్తిగా మీ బిడ్డగా గ్రామాన్ని.. ప్రజల అభివృద్ధి కోరుకునే నాయకుడిగా మీ ముందుకు వస్తున్న ఆశీం-్వదించాలనీ వారు ప్రజలను కోరారు. తదనంతరం చంద్రధనలో ఎర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయంలో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ముక్తాల అనంత నరసింహులు గౌడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. వారితో పాటు ముగ్గురు వార్డు సభ్యులుగా నామినేషన్ వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సర్పంచ్‌లు మిద్దెల శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనువాసచారి, మీసాల రాములు, మాజీ ఎంపీటీసి తిక్కల వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ సాబేర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ, చిన్న హరిమోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాకి లక్ష్మయ్య, శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రావీన్ రెడ్డి, శ్రీకాంత్, జంగయ్య, వెంకటేష్, కటికెల జంగయ్య, కృష్ణ రెడ్డి, నరసింహా రెడ్డి, స్వామి గౌడ్, శివలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# పామ్ ఆయిల్‌పై ఉన్న అపోహలను వాస్తవాలతో తొలగిస్తున్న లీమా మహాజన్



**జూబ్లీ హిల్స్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** తినదగిన నూనెల గురించి పెరుగుతున్న వినియోగదారుల గందరగోళం మరియు పెరుగుతున్న ఆన్‌లైన్ తప్పుడు సమాచారం మధ్య, మలేషియా పామ్ ఆయిల్ కౌన్సిల్ కొత్త ఆరు భాగాల పాడ్‌కాస్ట్ సిరీస్‌ను ప్రారంభించిందని నిర్వహకులు పేర్కొన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి రెండు పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లలో పోషకాహార నిపుణురాలు మరియు సృష్టికర్త లీమా మహాజన్ అతిథిగా ఉన్నారన్నారు. ప్రతి ఎపిసోడ్ విస్తృతంగా వ్యాపించే అపోహలను విచ్ఛిన్నం చేస్తుంది మరియు శ్రోతలకు రోజువారీ వంట కోసం స్పష్టమైన, ఆచరణాత్మకమైన టేకావేలను అందిస్తుందన్నారు. పామాయిల్‌లో టోకోట్రియనాల్స్ మరియు కెరోటినాయిడ్లు (ఎర్ర పామాయిల్‌లో) పుష్కలంగా ఉన్నాయని చూపించే ప్రస్తుత పరిశోధనలను ఈ సిరీస్ సమగ్రపరుస్తుంది, వాటి యాంటీఆక్సిడెంట్ మరియు సంభావ్య కార్డియోమెటబోలిక్ ప్రయోజనాలకు గుర్తించబడిన సమ్మేళనాలు. పామాయిల్ సహజంగా కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది, ఎందుకంటే కొలెస్ట్రాల్ జంతువుల ఆధారిత కొవ్వులలో మాత్రమే కనిపిస్తుంది. సమతుల్య ఆహారంలో భాగంగా వినియోగించినప్పుడు, పామాయిల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తటస్థ ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఇది కనిపించే కొవ్వులను రోజుకు వ్యక్తికి 25 నుండి 30 గ్రాములకు పరిమితం చేయాలని మరియు సమతుల్య కొవ్వు ఆమ్ల ప్రొఫైల్‌ను నిర్వహించడానికి బహుళ మొక్కల ఆధారిత నూనెలను తిప్పాలని సిఫార్సు చేస్తుంది. ఈ సందర్భంలో, పామాయిల్ భారతీయ వంట విధానాలకు అనువైన అనేక ఆరోగ్యకరమైన ఎంపికలలో ఒకటిగా ఉంచబడిందన్నారు.

# యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ లోని కట్ట మైసమ్మ కాలనీలో నూతనంగా వివి కార్ వాషింగ్ సెంటర్ నుహయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ స్థానికంగా చిన్న వ్యాపారాలు సేవల రంగాలు అభివృద్ధి చెందడం ప్రగతి కొరకు చాలా ముఖ్యం అన్ని ఇలాంటి కేంద్రాలు యువతకు ఉపాధి అవకాశాలను అందించడంలో కాలనీలో సౌకర్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయి. హయత్‌నగర్ ప్రాంతంలో వ్యాపార అభివృద్ధి, సామాజిక సేవలను ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచి అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తాం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చిన్న గౌని శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చిన్న గౌని రవీందర్ గౌడ్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ పర్వతం శ్రీనివాస చారి, బిజెపి నాయకులు పాండాల శ్రీధర్ గౌడ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 30(ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బాచారం గ్రామంలో గండిపల్లి వెంకటేష్ ఐలగోని రాము(గురు స్వామి)ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రాంరెడ్డి స్వామి వారి దివ్య దర్శనమును గావించి తీర్థ ప్రసాదములు స్వీకరించి అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి అయ్యప్ప భక్తుల దీక్షా శ్రద్ధ ఆచారాలు భక్తిని ప్రశంసించారు. శాంతి నియమం సేవను పోషించే అయ్యప్ప దీక్ష సమాజానికి మంచి సందేశం ఇస్తుందని పేర్కొన్నారు, హరిహర పుత్రుడి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములతో పాటు, తోటకూరి మల్లేష్ గురుస్వామి, బోడిగే రమేష్ గురుస్వామి, గండిపల్లి సత్యనారాయణ గురుస్వామి, గండిపల్లి వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సూర్వి శంకర్ గౌడ్, గాదె శేఖర్ ముదిరాజ్, మొగుళ్ళ రాంరెడ్డి మరియు భక్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్

## -ర్యాంప్ వాక్‌తో అలరించిన మోడల్స్



**బంజారా హిల్స్ .నవంబర్30(ప్రజాజ్యోతి) :** బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ హొటల్ లో మొదటి రోజు హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ 3వ ఎడిషన్ ఆకటట్టకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నాం ం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంకీ ఎస్టేట్స్ సమర్పణలో వర మహాలక్ష్మి మరియు ఎన్.ఐ.ఎఫ్ గ్లోబల్ సహకారంతో రెండు రోజుల ప్రదర్శనలో భాగంగా మొదటి రోజు డిజైనర్ థీమ్ లతో డిజైనర్స్ తీర్చిదిద్దిన దుస్తులను మోడల్స్ ర్యాంపు పై ప్రదర్శించారు. ప్రదర్శనలో భాగంగా డిజైనర్లు యాక్సి దీప్తి రెడ్డి, వోక్స్‌సెన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ మరియు డిజైనర్ ఫరెవర్ నవీన్ కుమార్, డిజైనర్ లక్ష్మి రెడ్డి మరియు శ్రీ దర్శన్ గోల్డ్ ప్రెజెంట్స్ ఆకృతిని నందిత, ట్రెండ్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ మరియు మమత తుళ్లూరి ప్రముఖ డిజైనర్స్ లకు చెందిన డిజైన్ కలేషన్స్ ప్రముఖ సినీతారలు అనన్య నాగళ్ల, మరియు బాలీవుడ్ నీల్ నితిన్ ముఖేష్ రుహానీ శర్మ షో స్టాపర్స్ గా మెరిచారు. ర్యాంప్ వాక్ తో మోడల్స్ హీట్ పుటిచారు. దాదాపు 20 మంది పైగా డిజైనర్లు రూపొందించిన సరి కొత్త డిజైన్లను ఈ రెండు రోజుల ప్రదర్శనలో చూపనున్నారు నగరం తో పాటు ముంబై ఢిల్లీ ప్రాంతాలకు చెందిన మోడల్స్ పలువురు ఇక్కడ ర్యాంపుపై సందడి చేశారు.

# ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పద్మశ్రీ జాదవ్ పయెంగ్ అరుదైన గౌరవం..

## - సంకల్ప కిరణ్' పురస్కారంతో సన్మానం...



**సోమాజిగూడ,నవంబర్30(ప్రజాజ్యోతి) :** సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్ తన బర్త్ డే పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 28న సంకల్ప దివాస్ ను నిర్వహిస్తూ వస్తున్నారు. లయన్ డాక్టర్ వై. కిరణ్ సమాజ సేవ చేయడంతో పాటు.. సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులని గుర్తించి, వారిని సత్కరిస్తూ వస్తున్నాడు. గత ఇరవై యేళ్లుగా ప్రతి ఏడాది గొప్ప వాళ్లను సత్కరిస్తూ వస్తున్నాడు. వారిలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. పద్మశ్రీ జాదవ్ పాయెంగ్ ఆయనకు ప్రకృతి, పర్యావరణం అంటే ప్రాణం.. జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ కోసం 42 ఏళ్లుగా మొక్కలు నాటుతూనే ఉన్నారు. వందలాది ఎకరాల్లో అటవీ ప్రాంతాన్ని సొంతంగా స్థాపించారు.. అందుకే.. ఆయన్ను ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు. ఆయన సేవలను గుర్తించిన సుచిరిండియా ఫౌండేషన్.. 'సంకల్ప కిరణ్' పురస్కారంతో సత్కరించిందన్నారు. ఆ పర్యావరణ ప్రేమికుడు ఎవరంటే.. అస్సాంకు చెందిన పద్మశ్రీ జాదవ్ పాయెంగ్.. 1979లో మొదలైన ఆయన సేవలు.. ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. 1979లో 16 ఏళ్ల బాలుడిగా రోజుకు ఒక మొక్కను నాటడం మొదలుపెట్టిన జాదవ్ మొలాయ్ పాయెంగ్.. ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందారన్నారు. రోజుకి ఒక మొక్క నాటడం లక్ష్యంతో ముందుకుసాగిన ఆయన ఆలోచన.. వన వృక్షాన్నే స్థాపించేలా చేసింది. 42 ఏళ్లుగా కొనసాగించిన ఈ ఉద్యమంతో జాదవ్ ఒంటి చేత్తో 550 హెక్టార్లకు పైగా అడవిని సృష్టించారన్నారు.

# నిరంతరం పేద ప్రజల కోసం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ.

## - సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పి. జే. చంద్రశేఖర్ రావు.




**కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి)**భారత గడ్డ పై భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరల సందర్భంగా కమ్యూనిస్ట్ యోధులకు సన్మానం. భారత కమ్యూనిస్ట్ పార్టీలో (సిపిఐ)చేరిన వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు. భారత గడ్డ పై భారత కమ్యూనిస్ట్ పార్టీకి 100సంవత్సరల సందర్భంగా బాచుపల్లి మండల సమితి సమావేశంలో కమ్యూనిస్ట్ యోధులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అధితులుగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పి. జె. చంద్రశేఖర్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ని అవరోదలు వచ్చిన తట్టుకొని నిలబడి డిసెంబర్ 26వ తేదీన 100సంవత్సరలు పూర్తి చేసకుంటున్న ఏకేక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అన్ని అన్నారు. భారత గడ్డ పై శత వసంత ఉత్సవాలు చేసుకుంటున్న సందర్భంగా కమ్యూనిస్ట్ పార్టీ యోధులకు సన్మానం చేస్తున్నందుకు బాచుపల్లి మండల సమితికి ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్ని అనారు. కమ్యూనిస్ట్ పార్టీ నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తుంది అన్ని అన్నా రు. రెండు తెలుగు రాష్ట్రలలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో దాదాపు పది లక్షల ఎకరాలు పంచిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీకి ఉంది అన్ని అన్నారు. బాచుపల్లి మ డలం వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాలు బడాబాబులు అనేక ఎకరాలు కబ్జా చేసిన పట్టించుకోని రెవిన్యూ, మున్సిపల్ అధికారులు పేదవాడు ఇల్లు లేని వారు అరువై గజలలో ఇల్లు కట్టుకుంటే వెంటనే తొలిగిస్తారు అన్ని అన్నారు. . ఈ అధికారుల ద్వందవైఖరి సారి కాదు అన్ని వారు హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వంద సంవత్సరాల సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులకు సిపిఐ మాజీ ఎమ్మెల్సీ పి. జె. చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రచయిత గాంధి, సిపిఐ సీనియర్ నాయకులు కె. యేసు రత్నం, జగన్ స్టూడియో అధినేత జగన్మోహన్ రావు, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు, వెంకట్ రెడ్డి తదితరులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం బాచుపల్లి మండల వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి దాదాపు ఇరువై మంది నాయకులు, కార్యకర్తలు భారత కమ్యూనిస్ట్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి. యాదయ్య, పొన్నకంటి. దస్తగిరి, పొన్నకంటి. కవిత, పాలభిందెల. సింధూరీ, టి. తులసి, కె. కుమార్, వాసు, చందు, అనిల్, కృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో నూతన భవనంతో ఐసిఏఐ మౌలిక వసతుల విస్తరణకు మరో ముందడుగు

**-దేశవ్యాప్తంగా ఆధునిక, సాంకేతిక రంగాలలో ముందుండాలి**

**- ఐసిఎఐ కొత్తన భవన నిర్మాణం విద్యార్థుల సంకల్పానికి కేంద్ర బిందువుగా నిలుస్తుంది**

**- ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన చరణ్‌జోత్ సింగ్ నందా**





**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :** వృత్తి రంగం అభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో సభ్యులు, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు దేశవ్యాప్తంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్న ఐసిఎఐ, ఆదివారం హైదరాబాద్ బ్రాంచ్ (ఎస్ఐఆర్ సి) కొత్త భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఎఐ అధ్యక్షుడు సిఏ. చరణ్‌జోత్ సింగ్ నందా, ఉపాధ్యక్షుడు సిఏ. ప్రసన్న కుమార్, సెంట్రల్ %ഠ% రీజినల్ కౌన్సిల్ సభ్యులు, అలాగే హైదరాబాద్ బ్రాంచ్ మేనేజ్‌మెంట్ కమిటీ, సిఏ. దయానీవాస్ శర్మ, ఛైర్మన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, హైదరాబాద్ బ్రాంచ్, ఏ. ముప్పాల శ్రీధర్, వైస్–చైర్మన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ హైదరాబాద్ బ్రాంచ్‌సిఏ. రేవతి, ఎస్. ఆర్. రఘునాథన్, ఛైర్‌పర్సన్, ఎస్ ఐ ఆర్ సి సిఏ. భాను నారాయణ వై. వి, ఖజాంచి, ఎస్ఐఆర్ సి, సిఏ. చెంగల్ రెడ్డి రామిరెడ్డి, రీజినల్ కౌన్సిల్ సభ్యులు సిఏ. మందవ సునీల్ కుమార్, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఏ. దీపక్ లడ్డా, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఏ. యర్ర తిరుపతయ్య, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఏ. చిన్న సీతారామి రెడ్డి, ఏ ఛైర్మన్, హైదరాబాద్ బ్రాంచ్, సిఏ. గిర్ధారి లాల్ తోష్నివాల్, వైస్–చైర్మన్ హైదరాబాద్ బ్రాంచ్, సిఏ. రామరావు కరుమంచి, కార్యదర్శి, హైదరాబాద్ బ్రాంచ్ ఏ. సీలం నాగ హర్షవర్ధన్ రెడ్డి ఖజాంచి, హైదరాబాద్ బ్రాంచ్ ఏ. ముగ్గర సాయి చరణ్ రెడ్డి, ఛైర్మన్, ఎస్ ఐ సి ఏ ఎస్ ఏ హైదరాబాద్ బ్రాంచ్, సిఏ. గోనుగుంట మురళి, కో చైర్మన్, ఎస్ ఐ సిఏ ఎస్ఏ, హైదరాబాద్ బ్రాంచ్ సిఏ. ఉప్పలపాటి సారన్ కుమార్ సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్ ఏ. కుమార్ పాల్ టేటెడ్, సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్ ఏ. శైలేష్ ఖండెల్వాల్, సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్, అదనంగా వృత్తి సంఘానికి చెందిన అనేక మంది సీనియర్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిఎఐ అధ్యక్షులు సిఏ. చరణ్‌జోత్ సింగ్ నందా మాట్లాడుతూసంస్థ యొక్క అవస్థాపన బలోపేతం, వృత్తి ప్రామాణికతను పెంపొందించాలనే ఐసిఎఐ సంకల్పానికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. కొత్త బ్రాంచ్ భవనాలు శిక్షణ, జ్ఞాన వేదికలు, విద్యార్థుల అభివృద్ధికి కేంద్రాలుగా పని చేస్తాయి. ఇవి భవిష్యత్ ఛార్టర్డ్ అకౌంటెంట్ల తరం కోసం శక్తివంతమైన పునాది అవుతాయి. ఐసిఎఐ ఉపాధ్యక్షులు సిఏ. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆధునిక, సాంకేతికత ఆధారిత, సులభప్రాప్యత కలిగిన అవస్థాపనపై ఐసిఎఐ నిరంతరం పెట్టుబడి పెడుతోంది. రాబోయే హైదరాబాద్ బ్రాంచ్, సభ్యులకు, విద్యార్థులకు ఉన్నత నాణ్యతా సేవలను అందించడానికి మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది."ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ ఛైర్మన్ సిఏ. దయానీవాస్ శర్మ పేర్కొన్నారు:"కొత్త అవస్థాపన నిర్మాణం మా బ్రాంచ్‌కి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. ప్రస్తుతం ఉన్న సదుపాయాలు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి పరిపూర్ణంగా లేవు. కొత్త భవనం బ్రాంచ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి కావలసిన విస్తృత స్థలం, సౌకర్యాలు మరియు వృత్తి కార్యక్రమాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది."వైస్–చైర్మన్ సిఏ. ముప్పాల శ్రీధర్ తెలిపారు:"రాబోయే కొత్త భవనం విద్యార్థులకు ఎంతో మేలును కలిగిస్తుంది. సిఏ విద్యార్థుల మారుతున్న అకడమిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ అవస్థాపన ప్రతిపాదన జాగ్రత్తగా రూపొందించబడింది. ఈ సౌకర్యంలో అత్యాధునిక తరగతి గదులు, సమకాలీన అధ్యయన వనరులు, మరియు అభ్యాసానికి అనుకూల వాతావరణం ఉంటాయి. ఇది విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని మాత్రమే కాదు, వారి వృత్తి ఆశయాలను కూడా స్ఫూర్తి పరుస్తుంది."హైదరాబాద్ బ్రాంచ్ ఛైర్మన్ సిఏ. చిన్న సీతారామి రెడ్డి %ూ% అందరినీ ఆహ్వానిస్తూ, కొత్త భవన భూమి పూజ కార్యక్రమం బ్రాంచ్‌కు ఒక గర్వకారణమైన మైలురాయి అని పేర్కొన్నారు. ఇది వృద్ధి, పురోగతి, మరియు కొత్త అవకాశాల సంకేతం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ సంస్థగా ఐసిఎఐ స్థిరమైన అడుగులు

ఈరోజు ఐసిఎఐ ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ సంస్థగా, కింది శక్తివంతమైన అవస్థాపనతో ముందుకు సాగుతోంది:

లి 5 రీజినల్ కౌన్సిల్స్

లి 185 బ్రాంచ్‌లు

లి జైపూర్, హైదరాబాద్, కోల్‌కతాలో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్

లి 134 ఆడిటోరియంలు %ഠ% సెమినార్ హాల్స్

లి 164 %ు% సెంటర్స్

లి 200ం రీడింగ్ రూములు %ഠ% లైబ్రరీలు

లి 6 డేటా అనలిటిక్స్/ఫోరెన్సిక్ ల్యాబ్స్

ఈ సదుపాయాలన్నీ కలిసి, భవిష్యత్తుకు సిద్ధమైన వృత్తి వాతావరణ నిర్మాణంలో ఐసిఎఐ కట్టుబాటు ఎంత బలంగా ఉందో ప్రతిబింబిస్తాయి. సభ్యులు మరియు విద్యార్థులకు ప్రపంచప్రమాణాల సేవలను అందించేందుకు ఐసిఎఐ మౌలిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తోంది.

# నల్లచెరువు అభివృద్ధి పనులను చేపట్టిన ముఖ్యమంత్రి, హైడ్రా అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు

**-ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**

**- నల్ల చెరువు బాధితులకు నష్టపరిహారం అందించేలా రుషి చేస్తా**

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

కూకట్‌పల్లి నల్ల చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హైడ్రా అధికారులకు బి. ఆర్. ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం చెరువును పరిశీలించిన ఆయన చెరువు పరిసర రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, బాధితులకు నష్టపరిహారం తప్పకుండా అందించేలా కృషి చేస్తానని వెల్లడించారు. నల్లచెరువు లో ఎస్. టి. పి ప్లాంట్ నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరు చేశాం అని పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చెరువు పరిరక్షణ కి సంబంధించి 2 ఏళ్లు మాత్రమే హైడ్రా హయాంలో ఉంటుంది అని వార్తలు వస్తున్నాయి అని అనంతరం టేక్ ఓవర్ చేసే వాళ్ళు కూడా పరిరక్షణ చేయాలి అని అన్నారు. కూకట్ పల్లి లో ఉన్నటువంటి ట్రక్ పార్క్ భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేస్తున్నట్లుగా వస్తున్న వార్తలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించిన ఎమ్మెల్యే,

ఆ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం 5 ఎకరాలో క్రికెట్ స్టేడియం తో పార్క్ అభివృద్ధి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ
- వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా





**కుత్బుల్లాపూర్ నవంబర్ 30(ప్రజా జ్యోతి)**మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం జాతీయ అధ్యక్షులు జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామక్రిష్ణ లు హాజరయ్యారు. అనంతరం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుమారు వంద మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం కలిసి నడుద్దామన్నారు. భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వడ్డెర సామాజిక వర్గం సమస్యలు, వారి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించారు. వడ్డెర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేస్తామని, స్థానికంగా ఉన్న వడ్డెర బస్తీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వడ్డెర సమాజం విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే అన్నారు. స్థానికంగా ఉన్న వడ్డెరల మౌలిక సదుపాయాల పరంగా అవసరమైన చర్యలను చేపడతామని భరోసా ఇచ్చారు. వడ్డెర్లను ఆర్థిక%-%సామాజికంగా మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆదాయం, అంటరానితనం విముక్తి చేయటానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వల్లేపు శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షుడు వేముల భరత్, జాతీయ కోశాధికారి బత్తుల లక్ష్మి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు దండుగుల మైసయ్య, గ్రేటర్ అధ్యక్షుడు బోదాసు రవి, గ్రేటర్ మహిళ అధ్యక్షురాలు మక్కల ధనలక్ష్మి, జాతీయ కార్యదర్శి పల్లపు రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జెరుపటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముధంగుల ఆంజనేయులు, జెరిపాటి మధు, గోగుల రమేష్, గుంజ ఆంజనేయుఓలు, లక్ష్మి నారాయణ, వల్లేపు గిరీష్, దండుగుల రామకృష్ణ, కోమీరే శ్రీనివాస్, వేముల యాదయ్య, పిట్ల ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్,నవంబర్30(ప్రజాజ్యోతి)** : దుళపల్లి లోని మైనంపల్లి నివాసం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు జన్మదిన వేడుకలలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ పాల్గొని మైనంపల్లి హన్మంత్ రావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తన అనుచర వర్గం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం లో పాల్గొని తన విజయంలో మరియు కాంగ్రెస్ పార్టీ విజయం లో భాగస్వాములు అయినందుకు.. మైనంపల్లి హనుమంతరావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అలాగే వారి అనుచర వర్గానికి మరియు ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు అందరికీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఘన విజయాన్ని సొంతం చేసుకుని నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన వల్లాల నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మైనంపల్లి హనుమంతరావు. శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాల అమలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు.. దీంతో పాటు, ప్రాంత అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో ప్రజలతో మరింతగా కలసి పనిచేయాల్సిన మార్గదర్శకాలు వంటి విషయాలపై చర్చించారు..మైనంపల్లి హన్మంతరావు కు ఉన్న దీర్ఘకాల రాజకీయ అనుభవం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత పట్ల ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..అభిమానులు.. పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు..



## మూడంచెల భద్రతతో గ్లోబల్ సమ్మిట్

### పాస్ లు ఉన్నవారికే అనుమతి- పోలీసులకు సహకరిద్దాం నాయకులు, కార్యకర్తలకు సమ్మిట్ తర్వాత అవకాశం తెలంగాణ రైజింగ్-2025

**మహేశ్వరం, నవంబర్ 30,(ప్రజా జ్యోతి)**జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు వ్యాపారవేత్తలు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్- 2025 కు రానున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. వివిధ రంగాల్లో నిపుణులు, పెట్టుబడిదారులు, ప్రపంచస్థాయి ప్రముఖులకు మూడంచెల భద్రత కల్పిస్తున్నారని కె ఎల్ ఆర్ అన్నారు. పాస్ లున్న వారికి మాత్రమే ఎంట్రీ తప్పా ఇతరులకు అనుమతి ఉండదని కిచ్చెన్న అన్నారు. విదేశాల నుంచి 13 వందల మంది, జాతీయ స్థాయి ప్రముఖులు సమ్మిట్ కు హాజరవుతారని లక్ష్మారెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను గ్లోబల్ సమ్మిట్ తర్వాత రాష్ట్ర అగ్రనాయకత్వం కలిసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కిచ్చెన్న అన్నారు. పెద్ద మనసుతో ఈ అంతర్జాతీయ వేడుకకు కాంగ్రెస్ సేనలు అందరూ సహకరించాలని కోరారు.



# తలకొండపల్లిలో ప్రారంభమైన నామినేషన్ల పర్వం

**తలకొండపల్లి నవంబర్30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో మొదటి రోజు సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండలంలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేయడం కోసం ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయాలు పడకల్,దేవుని పడకల్,వెల్జాల్,జూలపల్లి,చంద్రధన,గట్టుఇప ్పలపల్లి,ఖానాపూర్, వెంకట్రా వుపేట్,తలకొండపల్లి,చుక్కాపూర్,చీపునుంతల మొత్తం11నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం మొదటి రోజు సర్పంచ్ నామినేషన్లు 12 వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మండలంలో రాంపూర్-2,గట్టుఇ ప్పలపల్లి-3,చీపునుంతల-1,గడ్డమీది తాండ-1,వీరన్నపల్లి-2,వెల్జాల్-1,పాతకోటతాం డ-2లతో కలిపి 12 మంది సర్పంచ్ స్థానాలకు నామినేషన్ దాఖలాలు సమర్పించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు

# సర్పంచ్ స్థానాలకు 24 నామినేషన్లు

### - వార్డ్ సభ్యుల స్థానాలకు 76 మంది నామినేషన్లు

### - మొదటిరోజు నామమాత్రంగా నామినేషన్లు

**చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):** రెండవ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాండిడేట్ల నుంచి రిటర్నింగ్ ఆఫీసర్లు నామినేషన్లను స్వీకరించారు. నామినేషన్ల స్వీకరణ కోసం చేవెళ్ల మండలంలో 8 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. చేవెళ్ల మండలంలో మొత్తం 25 సర్పంచ్ స్థానాలకు 24 మంది సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. వార్డ్ స్థానాలు 218 స్థానాలకు 76 మంది నామినేషన్లు వేశారని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు తెలిపారు. రెండవ దశలో డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

## సామాజిక సేవలో వికలాంగులకు ట్రై సైకిల్లు అందజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 30,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నంది హిల్స్‌కు చెందిన జూలూరు సైదులు, లెనిన్ నగర్‌కు చెందిన పుల్లయ్య, నేదునూరుకు చెందిన దేవరకొండ అంజయ్యలకు ట్రై సైకిళ్లను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. వికలాంగులకు సహాయ సహకారాలు అందించడం బాధ్యత మాత్రమే కాక, సామాజిక బాధ్యత కూడా అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, అవసరాలను గుర్తించి సేవ చేయడం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, శీను నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రజాక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, రాళ్లబండి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్థానాలకు 24 నామినేషన్లు

### - వార్డ్ సభ్యుల స్థానాలకు 76 మంది నామినేషన్లు

### - మొదటిరోజు నామమాత్రంగా నామినేషన్లు




**చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):** రెండవ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రారం భం ైంది. ఉదయం 10:30 నుంచి సాయ ంత్రం 5 గంటల వరకు క్యాం డిడేట్ల నుంచి రిటర్నింగ్ ఆఫీసర్లు నామి ంనే షన్లను స్వీక రించారు. నామినేషన్ల స్వీకరణ కోసం చేవెళ్ల మండలంలో 8 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. చేవెళ్ల మండలంలో మొత్తం 25 సర్పంచ్ స్థానాలకు 24 మంది సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. వార్డ్ స్థానాలు 218 స్థానాలకు 76 మంది నామినేషన్లు వేశారని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు తెలిపారు. రెండవ దశలో డిసెంబర్ 2 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

## చేవెళ్ల మాజీ సర్పంచ్ అత్తమ్మ మృతి

### -పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల నవంబర్ 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి అత్తమ్మ బండారి భారతమ్మ గుండెపోటుతో ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య భారతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బాకారం సర్పంచ్ అభ్యర్థిగా ఎల్గని వెంకటేష్ గౌడ్ నామినేషన్ దాఖలు




**మొయినాబాద్: నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నగార మోగడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది, దీనిలో భాగంగానే ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని బాకారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి మద్దతుతో అభ్యర్థిగా ఎల్గని వెంకటేష్ గౌడ్ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు, ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయడం అవకాశం కల్పించాలని కోరారు, గ్రామంలోని యువకులు, మహిళలు, పెద్దలు ,ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు, బాకారం గ్రామాన్ని మొయినాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేశానన్నారు,

## అభివృద్ధి పనులకు సహకరించాలని కోరిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని ముద్రబోయిన శ్రీనివాసరావు ని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి మొదలగు వారు పాల్గొనడం జరిగింది .

# వైరల్ వీడియోపై ఎంఎస్ డిగ్రీ కళాశాల పరీక్షలకు ఎలాంటి సంబంధం లేదు

**సోమాజిగూడ,నవంబర్30(ప్రజాజ్యోతి) :** నగరంలోని ఎంఎస్ డిగ్రీ కళాశాలలో మాస్ కాపీయింగ్ జరుగుతోందంటూ సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) అధికారికంగా స్పష్టత ఇచ్చినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు మీడియా కు జారీ చేసిన ఓ ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న విశ్వవిద్యాలయ పరీక్షలకు వైరల్ అవుతున్న వీడియోకు ఎటువంటి సంబంధం లేదని ఓయూ తేల్చి చెప్పిందన్నారు. కళాశాల భవనం పై అంతస్తులోని స్టోర్ రూమ్ నుండి పుస్తకాలు కింద పడుతున్న వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో, విశ్వవిద్యాలయం వివరణ కోరిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురామ్ ఆదేశాల మేరకు, అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కిషన్ విచారణ జరిపారన్నారు. ఆ విచారణలో నవంబర్ 28న తెలంగాణ నగరంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల మరియు చైతన్యపురి, సరూర్‌నగర్ విద్యార్థులు బీఏ ఎకనామిక్స్ 3 సెమిస్టర్ పరీక్షకు హాజరయ్యారని, వైరల్ వీడియోకు పరీక్షా ప్రక్రియతో ఎలాంటి సంబంధం లేదని తేలిందన్నారు. ఈ ఘటన గురించి కళాశాల యాజమాన్యం మరింత వివరిస్తూ, రోడ్డు వైపు ఉన్న స్టోర్ రూమ్ నుంచి పాత రికార్డులు ప్రమాదవశాత్తు జారిపడినప్పుడు ఇది జరిగిందనన్నారు. ఆ సమయంలో క్యాంపస్ బయట ఉన్న వ్యక్తులు ఆ దృశ్యాలను వీడియో తీసి, ఫేక్ ప్రచారాలు చేశారన్నారు. స్థానిక పోలీసులు కూడా కళాశాలను సందర్శించి, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, పరీక్షా ఏర్పాట్లను పర్యవేక్షించారన్నారు. ఎలాంటి అక్రమాలు జరగలేదని పోలీసులు కూడా నిర్ధారించారని యాజమాన్యం పేర్కొందన్నారు.
పారదర్శకత మరియు పరీక్షల సమగ్రత పట్ల విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రొఫెసర్ కిషన్ పునరుద్ఘాటించారు. పరీక్షల నిర్వహణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కఠినమైన ప్రమాణాలను పాటిస్తుందని, మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించినా లేదా అక్రమాలకు పాల్పడినా ఏ సంస్థపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదల చేసిన అధికారిక ప్రకటనకు మద్దతు ఇస్తూ, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ మాట్లాడుతూ "సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్లుగా ఎంఎస్ డిగ్రీ కళాశాలలో సామూహిక కాపీయింగ్ వంటి సంఘటన ఏదీ జరగలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయం కూడా ఈ వదంతులను కొట్టిపారేసింది" అని పేర్కొన్నారు. స్టోర్ రూమ్ షెల్ఫ్ నుండి పాత రికార్డులు ప్రమాదవశాత్తు కిందపడడాన్ని ఆ వైరల్ వీడియో మాస్ కాపీయింగ్‌గా తప్పుగా చూపించిందని వివరించారు. "పరీక్ష వేరే అంతస్తులో నిర్వహించబడింది కాబట్టి, ఈ వీడియో తప్పుదారి పట్టించేది. వీడియో ప్రచారం అయిన తర్వాత, ఒక పోలీసు ఇన్స్పెక్టర్ క్యాంపస్‌ను సందర్శించి, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, పరీక్షా ఏర్పాట్లను సమీక్షించారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత, ఈ సంఘటన అనుకోకుండా జరిగింది మరియు ఎలాంటి అక్రమానికి సంబంధించినది కాదు అని అధికారులు తేల్చారు" అని ఆయన పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

### -మహేశ్వరం నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ అడ్రస్ గల్లంతు
### కిచ్చెన్న ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు
### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి






**మహేశ్వరం, నవంబర్ 30,(ప్రజా జ్యోతి)** వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మెహబత్ నగర్, సిరిగిరిపురం గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ లో చేరారు. తుక్కుగూడ కార్యాలయంలో మూడురంగుల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఇతర పార్టీల నాయకులకు సముచిత స్థానం ఇస్తామన్నారు. కొత్త- పాత నాయకులు కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అడ్రస్ గల్లంతు ఖాయమని కె ఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ కి సరైన నాయకత్వం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో జనాకర్షక పథకాలు పేదలకు అమలు అవుతున్నాయని తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమానికి పల్లె ప్రజలు అండగా నిలవాలని కిచ్చెన్నగారు కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు సహా అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్లు, గ్రామకమిటీలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - రాంపూర్ జాతర చూద్దాం రారాండీ..
### - ప్రతి ఏటా కన్నులపండువగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..

**తలకొండపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి దక్షిణ బాగాన స్వయంభూగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) నేటి నుండి కన్నులపండువగా ప్రారంభం కానున్నాయి. 7 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆలయ ఈఓ స్నేహలత తెలిపారు. రాంపూర్ జాతర అంటే మండలంలో అత్యంత ప్రసిద్ధిగాంచింది ఈ ఆలయం వద్ద కోనేరును నిర్మించి ఆలయ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ప్రజలకు ఆప్తుడయ్యాడు. ఈ జాతరలో చిరు వ్యాపారాలకు ప్రత్యేకంగా స్థలం కేటాయించారు. అలాగే ఆలయానికి,రథానికి రంగులు వేయించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ స్నేహలత తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలు తిలకించడానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి బ్రహ్మోత్సవాలు తిలకించి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ స్నేహలత తెలిపారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని నేడు స్వామి వారి సేవలో అంకురారోహణం,మంగళవారం-ధ్వజరోహణం,బుధవారంతీరు కల్యాణోత్సవం భక్తులకు అన్నదానం,గురువారం-రథోత్సవం,భజన పోటీలు,శుక్రవారం-దాపోత్సవం,బండ్లు తిరుగుట, శనివారం-చక్రతీర్థం,గరుడసేవ, నాగపల్లి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈఓ తెలిపారు. ఇందులో ముఖ్యంగా స్వామి వారి భజన పోటీలలో పాల్గొనే భక్తులకు మొదటి బహుమతి రూ. 5116 ,రెండవ బహుమతి 2516లు అందిచనున్నట్లు ఆలయ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.





# మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నాయకత్వంలో...బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

## - స్థానిక ఎన్నికల ముందు భారీ చేరికలతో ఉత్సాహంలో పార్టీ నేతలు

**పరిగి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :**పరిగి నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నాయకత్వంలో పూడూరు, పరిగి మండలాల్లోని పలు గ్రామాల నుంచి మొత్తం 160 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బియస్పీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన అనేక మంది నాయకులు ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, మంచన్ పల్లి ఆనంద్, సింగం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ..“స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించాలంటే ప్రతీ కార్యకర్త గ్రామాల్లో శ్రమించాలని, ప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగేలా ఈ చేరికలు దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



**దోమలో కాంగ్రెస్ పార్టీకి షాక్..**
**బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొండైపల్లి గ్రామస్తులు.....**

దోమ మండలం కొండైపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బీజేపీ పార్టీ నాయకులు ఆదివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానం పలికారు.

# అంగరంగ వైభవంగా పెండ్లి వేడుకలు

## -నూతన వధూవరులను ఆశీర్వదించిన అజ్గర్ పటేల్



**తాండూరు నవంబర్ 30 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం గుంత బాస్పల్లి గ్రామానికి చెందిన ఈడిగి జగ్గయ్య గౌడ్ కుమారుడి వివాహ వేడుకలు కర్ణాటక రాష్ట్రం చించొల్లిలో జరిగాయి. ఈ పెళ్లి వేడుకలలో గ్రామానికి చెందిన అజ్గర్ పటేల్, దస్తయ్య గౌడ్ పాల్గొని నూతన దంపతులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. బంధువులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు.

# ఆశయంతో ప్రజాసేవ చేయుటకు వస్తున్న ఆశీర్వదించండి

## - సంజం గారి నరసింహారెడ్డి

**కులకచర్ల, ప్రజా జ్యోతి నవంబర్ 30** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపాహాడ్ యువ నాయకులు సంజం గారి నరసింహారెడ్డి రాజకీయరంగంలో అడుగులు వేయడానికి గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. మాజీ నేషనల్ క్రికెట్ ప్లేయర్ వికలాంగుల రాజకీయ రంగంలో సర్పంచి అభ్యర్థిగా పుట్టా పహాడ్ గ్రామం తరపున ముందుకు రావడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సర్పంచ్ వార్డు ఎన్నికలలో యువకులు ముందుకు రావాలిని సూచించారు . పుట్టపహాడ్ గ్రామా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే పుట్టిన గడ్డకు మేలు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నేటి యువత సద్వినియోగపరుచుకొని రాజకీయ రంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో జరుగుతున్న అవినీతి రాజకీయాలకు అంతం పలకలి అంటే ప్రతి ఒక్క యువతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. గ్రామ ప్రజలు ఒకసారి నాకు అవకాశం ఇస్తే ఈ



గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తానని అన్నారు.

# కేసారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుజ్జరి స్వప్న

**మోమిన్ పెట్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి** మోమిన్ పేట్:వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామ సర్పంచ్ పదవికి గుజ్జరి స్వప్న నేడు నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని గ్రామస్తుల అభీష్టం మేరకు తాను పోటీలో నిలుస్తున్నట్లు స్వప్న తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య, రహదారులు, వీధి దీపాలు, మహిళా శ్రేయస్సు, యువత అభివృద్ధి వంటి విభాగాల్లో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతానని ఆమె పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేశారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికలు జరిగి గ్రామం మరింత అభివృద్ధి చెందాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.



# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం కరీంపూర్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**వికారాబాద్ ప్రతినిధి నవంబర్ 30(ప్రజా జ్యోతి):**జిల్లా పరిధిలో జరుగుతున్న 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు%-%2025 (సర్పంచ్, వార్డు సభ్యులు) సందర్భంగా ఎన్నికల బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన పంచాయతీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు. కోటపల్లి మండలం కరీంపూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్%-××% ఎండి ఖాజా హమీదుద్దీన్ ఎన్నికల విధులను సమయానికి, విధి విధానాల ప్రకారం నిర్వర్తించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడైంది. దీనితో ఆయన్ని తక్షణమే సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన అలసత్వం అంగీకారం కాదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను ప్రామాణికంగా, పర్యవేక్షణతో, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# బీజేపీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లోకి చేరిక



**వికారాబాద్ ప్రతినిధి,నవంబర్ 30(ప్రజా జ్యోతి):** మర్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండలంలోని బిఅర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో నామినేషన్ కార్యక్రమం

## - బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్

## - హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 30(ప్రజా జ్యోతి):** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థిత్వం స్థానిక రాజకీయ సమీకరణల్లో కీలక పాత్ర పోషించనుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలం, ఐక్యతను ప్రదర్శించారు. నామినేషన్ అనంతరం జరిగిన సభలో నాయకులు పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల నమ్మకం గురించి మాట్లాడారు. స్థానిక ఎన్నికల వైపరీత్యాలు మారుతున్న నేపథ్యంలో ఈ నామినేషన్ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ నాయకత్వం సమన్వయంతో అభ్యర్థి విజయంపై ఆశాభావం వ్యక్తం చేసింది.



# వెల్చాల్ గ్రామ పంచాయతీలో నామినేషన్ ప్రక్రియపై ఆర్డీఓ సమీక్ష

**నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**వికారాబాద్ జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగాలని రెవెన్యూ డివిజ నల్ ఆఫీసర్ (ఆర్డీఓ) వాసు చంద్ర సూచించారు. ఆదివారం నాడు ఆయన వెల్చాల్ గ్రామ పంచా యతీని సందర్శించి నామినేషన్ కేంద్రం వద్ద జరిగిన ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, అధికారులు అన్ని విధి విధానాలను కచ్చి తంగా పాటించాలని, అభ్యర్థులు మరియు మద్దతుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా నామినేషన్ దాఖలు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రంలో భద్రతా చర్యలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, సహాయక కౌంటర్లు, తాగునీటి ఏర్పాట్లు వంటి అంశాలను ఆయన సమీక్షించారు. ఎన్నికల నిబం ధనలకు విరుద్ధంగా ఏ చర్యలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ తమ లక్ష్యమని ఆర్డీఓ వాసు చందర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియ పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం చూపి శాంతియుత వాతావరణంలో నామినేషన్‌లు, ఎన్నికలు జరిగేలా సహకరించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీ అండ్ ఇతర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

